


బక్క రవీందర్
ఎడిటర్
సెల్: 8501919707

తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 145 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ ఆదివారం 29 -12-2024 వెల: 5/రూ -


# ఆదర్శ నేత.. అమర్ రహే

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు యావత్ భారతావని కన్నీటి నివాళులర్పించింది

- ఆర్థిక సంస్కర్త మన్మోహన్‌సింగ్‌కు అంతిమ వీడ్కోలు
- యమున ఒడ్డున లాంఛనాలతో అంత్యక్రియలు
- చితికి నిప్పంటించిన పెద్ద కుమార్తె ఉపిందర్ సింగ్
- రాష్ట్రపతి, ప్రధాని, సోనియా, రాహుల్ నివాళి
- శ్మశానవాటికలో అంత్యక్రియలపై కాంగ్రెస్ అభ్యంతరం
- స్మారకానికి స్థలమిస్తాం.. రాజకీయం తగదు: కేంద్రం



న్యూఢిల్లీ: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు యావత్ భారతావని కన్నీటి నివాళులర్పించింది. దేశ ఆర్థిక సంస్కర్తకు శనివారం ఉదయం ఢిల్లీలో యమునానది ఒడ్డున ఉన్న నిగమ్ బోధ్ ఘాట్‌లో కేంద్ర ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. మన్మోహన్‌సింగ్ చితికి ఆయన పెద్ద కుమార్తె ఉపిందర్‌సింగ్ నిప్పంటించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, స్పీకర్ ఓంబిర్లా, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్, త్రివిధ దళాల అధిపతులు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సహా పలు రాష్ట్రాల సీఎంలు మన్మోహన్ అంత్యక్రియలకు హాజరై నివాళు లర్పించారు. ఆర్మీ ఫిరంగి వాహనంలో ఏఐసీసీ కార్యాలయం నుంచి మన్మోహన్ భౌతికకాయాన్ని నిగమ్ బోధ్ ఘాట్‌కు అంతిమయాత్రగా తీసుకొచ్చారు. అనంతరం 21 తుపాకులతో


- మిగతా 2వ పేజీలో




## ఆస్ట్రేలియా, జర్మనీకి చలో చలో!

**కఠిన వీసా నిబంధనలతో అమెరికా, యూకేకు దూరం**

న్యూఢిల్లీ, డిసెంబరు 28: ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు తమ ఇమిగ్రేషన్ విధానాలను


2లో




## సాగు భూమికే రైతుభరోసా

- శాటిలైట్ సర్వే ద్వారా సాగు విస్తీర్ణం వివరాల సేకరణ
- గ్రామాలు, పంట రకాలు, సర్వే నంబర్లవారీగా అధ్యయనం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వెల్లడి

హైదరాబాద్: పంటలు సాగుచేసిన భూమికే రైతుభరోసా




2లో


## సాహెూ నితీశ్..

- బాక్సింగ్ డే టెస్టులో
- తెలుగు కుర్రాడి వీరోచిత శతకం
- సూపర్ సెంచరీతో విజృంభణ
- మెల్‌బోర్న్ టెస్టులో తెలుగు క్రికెటర్ సత్తా
- సుందర్‌తో కలిసి రికార్డు భాగస్వామ్యం
- 8వ స్థానంలో వచ్చి శతకం బాదిన నితీశ్
- అండగా నిలిచిన వాషింగ్టన్ సుందర్
- భారత్‌కు తప్పిన ఫాలోఆన్ గండం
- తొలి ఇన్నింగ్స్‌లో 358/9

# రేపు అసెంబ్లీ ప్రత్యేక భేటీ

**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలపనున్న సభ**

**తెలంగాణ ఏర్పాటులో ఆయన సహకారాన్ని గుర్తు చేసుకుంటూ నివాళి**

**సోమవారం ఉదయం 10 గంటలకు శాసనసభ సమావేశం ప్రారంభం**




2లో


హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ సోమవారం ప్రత్యేకంగా సమావేశం కానుంది. దేశాన్ని ఆర్థిక చిక్కుల నుంచి బయటపడేసి, అభివృద్ధి పథంలో పయనించేలా మార్గనిర్దేశం చేసిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళులు అర్పించనుంది. దేశానికి మార్గం చూపిన ఆయనకు భారత రత్న ఇవ్వాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇటీవల జరిగిన శాసనసభ శీతాకాల సమావేశాల అనంతరం ఈ నెల 21న సభ నిరవధికంగా వాయిదాపడిన సంగతి తెలిసిందే.అయితే సభను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇంకా ప్రోరోగ్ చేయకపోవడంతో.. ఈ నెల 30న సోమవారం ప్రత్యేక భేటీ నిర్వహించాలని నిర్ణయించారు. దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 10

# 'ఫార్ములా- ఈ' రేసు కేసు 7న విచారణకు రండి

**అంతకుముందే 2న బీఎల్ఎన్ రెడ్డి, 3న అర్విందకుమార్‌ను విచారించనున్న అధికారులు**

**వారికి కూడా సమన్లు జారీ... విదేశీ సంస్థకు నేరుగా సొమ్ము బదిలీ చేయడంపైనే ఫోకస్**

**మనీలాండరింగ్‌తోపాటు ఫెమా కింద కూడా దర్యాప్తు**

హైదరాబాద్: ఫార్ములా%-%ఈ రేసు వ్యవహారంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌కు శనివారం సమన్లు జారీ చేసింది. వచ్చే నెల 7వ తేదీన ఈడీ విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఈ కేసులో సహ నిందితు లుగా


- మిగతా 2వ పేజీలో







2లో


## వైసీపీ నేతలకు అహంకారం తలకెక్కింది..

- అధికారులపై దాడులు చేస్తే ఎవ్వరినీ సహించేది లేదు
- వచ్చి సీమలోనే కూర్చుంటా.. పిచ్చివేషాలు వేస్తే దుస్తులిప్పి కొడతాం
- సీమ వాసులూ.. ధైర్యంగా బయటికొచ్చి దాడులు ఎదుర్కోండి
- ప్రభుత్వం అండగా ఉంటుంది.. సింహాద్రిపురం రైతు ఆత్మహత్యపై సమగ్ర విచారణకు ఆదేశించాం: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్
- వైసీపీ దాడిలో గాయపడ్డ ఎంపీడీవో జవహర్‌బాబుకు పరామర్శ

# ఆస్ట్రేలియా, జర్మనీకి చలో చలో!

(మొదటి పేజీ తరువాయి)

సవరిస్తున్నాయి. కొన్ని దేశాలు వీసా నిబంధనలను సడలిస్తుంటే మరికొన్ని కొత్తగా పరిమితులు విధిస్తున్నాయి. ఈ మార్పుల ప్రభావం విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించాలనుకొనే భారతీయ విద్యార్థులపై పడుతోంది. కొన్నేళ్లుగా మన దేశ విద్యార్థులకు అమెరికా, యూకే, కెనడా, ఆస్ట్రేలియా గమ్యస్థానాలుగా ఉన్నాయి. చదువు పూర్తయిన తర్వాత ఉపాధితో పాటు శాశ్వత నివాసానికి అవకాశం కల్పించే దేశాలవైపు ప్రస్తుతం విద్యార్థులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఈ విషయంలో ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ వంటి దేశాలు భారతీయ విద్యార్థులకు ఆకర్షణీయమైన ఎంపికలుగా మారుతున్నాయి. దీనికి విరుద్ధంగా అమెరికా, యూకే ఈ ప్రక్రియలను సరళతరం చేయడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యార్థులకు మొదటి ఎంపికగా ఉన్న అమెరికాకు కొంతకాలంగా దరఖాస్తులు తగ్గుముఖం పట్టాయి. సంక్లిష్టమైన వీసా నిబంధనలు, పెరుగుతున్న తిరస్కరణ రేట్లు, ఉద్యోగ భద్రతపై ఆందోళనలు వంటి అంశాలు విద్యార్థులను పునరాలోచనలో పడేస్తున్నాయి. ట్రంప్ మళ్లీ అధికారంలోకి రావడంతో భారతీయ విద్యార్థులకు మరింత అనుకూలమైన ఇమిగ్రేషన్ విధానాలు, గ్రీన్ కార్డు జారీలో సడలింపులు ఇస్తారన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. స్నేహపూర్వ వీసా విధానాలు, బలమైన మౌలిక సదుపాయాలతో భారతీయ విద్యార్థులకు కెనడా చాలాకాలంగా కీలక గమ్యస్థానంగా ఉంది. అయితే కఠినమైన ఇమిగ్రేషన్ నిబంధనలు, పరిమితమైన అనుమతులు దరఖాస్తుల సంఖ్య క్షీణతకు కారణమవుతున్నాయి. ఈ సవాళ్లు ఉన్నప్పటికీ 2024లో 4,37,000 స్టడీ పర్మిట్లను కేటాయించడం అంతర్జాతీయ విద్య పట్ల కెనడా నిబద్ధతకు నిదర్శనమని నిపుణులు పేర్కొంటున్నారు. భారతీయ విద్యార్థుల పట్ల యూకే మిశ్రమ వైఖరి కనబరిచింది. గ్రాడ్యుయేట్ విద్యార్థులు చదువులు పూర్తి చేసిన తర్వాత రెండేళ్ల పాటు పనిచేయడానికి అనుమతిస్తుంది. పీజీ విద్యార్థులు డిపెండెంట్లను తీసుకురావడంపై ఆంక్షలు విధించడం వారిని కలవరపెడుతోంది. విపరీతమైన రద్దీ, వనరుల కేటాయింపులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడంలో భాగంగా 2025 నాటికి విదేశీ విద్యార్థుల నమోదును 2,70,000కు పరిమితం చేయాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం నిర్ణయించింది. ఆస్ట్రేలియా వర్సిటీల్లో సీట్ల కోసం పోటీ మరింత పెరిగినప్పటికీ కెనడా తరహాలో పొడిగించిన పోస్టు స్టడీ వర్క్ ప్రయోజనాలు విద్యార్థులను ఊరిస్తున్నాయి.

# సాగు భూమికే రైతుభరోసా

(మొదటి పేజీ తరువాయి)

కింద పెట్టుబడి సాయం అందించనున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించారు. ఇందుకోసం శాటిలైట్ సర్వే ద్వారా రిమోట్ సెన్సింగ్ డేటాను వినియోగించనున్నట్లు తెలిపారు. సర్వే నంబర్లవారీగా సాగులో ఉన్న భూమి విస్తీర్ణంతోపాటు ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందనే వివరాలను రిమోట్ సెన్సింగ్ డేటాతో పొందవచ్చని చెప్పారు. ఇదే విషయాన్ని ఈ నెల 26వ తేదీన 'సాగు రైతుకే భరోసా'శీర్షికతో ప్రచురితమైన కథనంలో 'సాక్షి'వెల్లడించింది. ఈ సంక్రాంతి నుంచి 'రైతుభరోసా'ప్రారంభించనున్న నేపథ్యంలో శనివారం సచివాలయంలో రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేసే వివిధ కంపెనీ ప్రతినిధులతో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సమావేశమయ్యారు.

### రిమోట్ సెన్సింగ్ డేటానే కీలకం

సాగు చేసిన భూముల వివరాలను వ్యవసాయ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు నమోదుచేస్తామని మంత్రి వెల్లడించారు. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీగా, సర్వే నంబర్ల వారీగా సాగుభూమి, పంటల వివరాలను సేకరిస్తామని చెప్పారు. సాగు భూముల విస్తీర్ణం, సాగుకు అనువుగా లేని భూముల విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందనే వివరాలను పక్కాగా నమోదు చేస్తామని తెలిపారు.

ఈ వివరాలను రైతుభరోసా పథకంతోపాటు, పంటల బీమా పథకానికి కూడా వినియోగిస్తామని పేర్కొన్నారు. పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభంలోనే గుర్తించడం, వరదలు, తుఫాన్‌ల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధులు తమ సంస్థల ద్వారా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్టుల గురించి వివరించారు. నమూనా సర్వే కింద రెండు మండలాల్లో పంటలు, గ్రామాల వారీగా సాగైన వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. సాగుకు అనువుగా లేని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. పంటలను సోకే చీడపీడలను ఆరంభంలోనే గుర్తించే విధంగా ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్‌ను వివరించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు, కేబినెట్ ఆమోదానికి పంపించడం జరుగుతుందని మంత్రి తుమ్మల తెలిపారు.

# 'ఫార్ములా- ఈ' రేసు కేసు 7న విచారణకు రండి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, హెచ్‌ఎండీఏ మాజీ సీఈ బి.లక్ష్మీనరసింహారెడ్డి (బీఎల్ఎన్ రెడ్డి)లకు కూడా సమన్లు జారీ చేసింది. వీరిలో బీఎల్ఎన్ రెడ్డిని వచ్చే నెల 2న, అర్వింద్‌కుమార్‌ను 3వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ముగ్గురినీ ఆయా తేదీల్లో శుక్రవారం వేర్వేరుగా సమన్లు జారీ చేసింది. ఆయా తేదీల్లో ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యాలయంలో హాజరుకావాలని ఈడీ జాయింట్ డైరెక్టర్ రోహిత్ ఆనంద్ ఆ సమన్లలో పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో ఫార్ములా-ఈ కార్ రేస్ నిర్వహణకు సంబంధించి హెచ్‌ఎండీఏ నుంచి విదేశీ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా నిధులు మళ్లించారన్నది ఈ కేసులో ప్రధాన ఆరోపణ. దీనిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా, అప్పటి హెచ్‌ఎండీఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్‌కుమార్ ఏ2గా, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డిని ఏ3గా చేర్చింది. ఈ ఎఫ్ఐఆర్ ఆధారంగానే మనీలాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద ఈడీ కేసు నమోదు చేసింది. అయితే ఏసీబీ దర్యాప్తు కన్నా ఈడీ మరింత దూకుడుగా ముందుకు వెళుతోంది. నిందితులను విచారించేందుకు సమన్లు జారీ చేసింది. ఈడీ దర్యాప్తులో గుర్తించే అంశాల ఆధారంగా.. కేసులో ముందుకు వెళ్లనుంది. ఇదే సమయంలో 'ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా)' కింద కూడా ఈడీ దర్యాప్తు కొనసాగుతున్నట్టు తెలిసింది. ఫార్ములా%-%ఈ కార్ రేస్ సీజన్%-%10 నిర్వహణకు సంబంధించి రాష్ట్ర మున్సిపల్ విభాగం (ఎంఏయూడీ), ఫార్ములా%-%ఈ రేసు నిర్వహణ సంస్థ ఎఫ్ఈవో (ఫార్ముల ఈ ఆపరేషన్స్) సంయుక్తంగా సిద్ధమయ్యాయి.

# ఆదర్శ నేత.. అమర్ రహే

(మొదటి పేజీ తరువాయి)



త్రివిధ దళాల సైనిక వందనం ఇచ్చాయి. మన్మోహన్ భార్య గురుశరణ్ కౌర్, పెద్ద కుమార్తె ఉపిందర్ సింగ్ , రెండో కుమార్తె దమన్ సింగ్, మూడో కుమార్తె అమృత్ సింగ్ నిగంబోధ్ ఘాట్ వద్ద అంత్యక్రియల్లో పాల్గొన్నారు. తన చివరి ప్రయాణంలోనూ డాక్టర్ మన్మోహన్‌సింగ్ తనకు ఇష్టమైన నీలి రంగు తలపాగా ధరించేలా ఏర్పాట్లు చేశారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గ్యాల్ వాంగ్‌చుక్ సహా పలువురు విదేశీ నేతలు సైతం అంత్యక్రియలకు హాజరయ్యారు. సిక్కు మత సంప్రదాయాల ప్రకారం ప్రార్థనలు నిర్వహించిన అనంతరం చితిని పేర్చి పార్థివదేహాన్ని దహనం చేశారు.

### ఏఐసీసీలో పార్థివదేహం

మన్మోహన్ గురువారం రాత్రి మృతి చెందగా శుక్రవారం ఆయన నివాసంలో పార్థివ దేహాన్ని ఉంచారు. శనివారం ఉదయం గురుద్వార్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, సుమారు 9 గంటలకు కాంగ్రెస్ ప్రధాన కార్యాలయానికి తీసుకొచ్చారు. అక్కడ మన్మోహన్‌సింగ్ భౌతిక కాయానికి కాంగ్రెస్ నేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక సహా కాంగ్రెస్ నేతలు, అభిమానుల నివాళుల తర్వాత 10 గంటలకు అంతిమయాత్రను ప్రారంభించారు. రాహుల్‌గాంధీ మన్మోహన్ పాడెను మోశారు. పార్థివదేహంతో పాటు అదే వాహనంలో నిగమ్ ఘాట్‌కు వెళ్లారు. అదే వాహనంలో సీఎం రేవంత్ రెడ్డి సైతం ఉన్నారు. రాహుల్‌గాంధీ స్వయంగా రేవంత్‌రెడ్డిని పిలిచి పక్కనే కూర్చోబెట్టుకున్నారు. మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించిన వారిలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, దామోదర రాజ నరసింహ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ నేతలు మల్లు రవి, బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవ్, సర్వే సత్యనారాయణ, కేవీపీ రామచంద్రరావు, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, వద్దిరాజు రవిచంద్ర, కేఆర్ సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ మాటల యుద్ధం

అంతిమ సంస్కారం, స్మారక స్థూపంపై కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం జరిగింది. ప్రపంచ ప్రఖ్యాతి గడించిన మన్మోహన్‌ను బీజేపీ సర్కారు అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ఆయన బతికున్నంత కాలం ఎప్పుడైనా గౌరవించారా? అంటూ బీజేపీ ఎదురు దాడికి దిగింది. స్మారక నిర్మాణం చేపట్టేందుకు వీలున్న స్థలంలోనే మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు నిర్వహించాలని కాంగ్రెస్ కోరింది. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే శుక్రవారం ఉదయం ప్రధాని మోదీతో ఫోన్‌లో ఈ విషయం మాట్లాడారు. ఆ తర్వాత లేఖ రాశారు. మాజీ ప్రధానులు, రాజనీతిజ్ఞులకు అంత్యక్రియలు నిర్వహించిన ప్రదేశంలోనే స్మారకాలు ఏర్పాటు చేయడం దేశంలో సంప్రదాయంగా వస్తోందని లేఖలో పేర్కొన్నారు. ఖర్గే లేఖపై కేంద్ర హోంశాఖ వివరణ ఇచ్చింది. మన్మోహన్ స్మారకం కోసం ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని తెలిపింది. స్మారకం నిర్మాణం కోసం ట్రస్టును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని వెల్లడించింది. కేంద్రం స్పందించిన తీరుపై కాంగ్రెస్ అసహనం వ్యక్తం చేసింది. మరోవైపు, మన్మోహన్ మరణంపై కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోందని బీజేపీ జాతీయ నేత సుధాన్షు త్రివేది మండిపడ్డారు. ఇదిలా ఉండగా, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరణించినప్పుడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) కనీసం సంతాప సభ నిర్వహించలేదని ఆయన కుమార్తె శర్మిష్ట ముఖర్జీ మండిపడ్డారు. మన్మోహన్‌కు స్మారకం నిర్మించాలని ఖర్గే మోదీకి ప్రతిపాదన చేసిన నేపథ్యంలో శర్మిష్ట ఈ మేరకు 'ఎక్స్'లో స్పందించారు. '2020 ఆగస్టులో నాన్న చనిపోయినప్పుడు కాంగ్రెస్ నాయకత్వం కనీసం సంతాపం తెలిపేందుకు సీబ్ల్యూసీ సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు' అని శర్మిష్ట పేర్కొన్నారు.

మన్మోహన్‌ను కేంద్రం అవమానించిందని రాహుల్ ఆరోపించారు. "మన్మోహన్ భారతదేశానికి ముద్దుబిడ్డ. ఆయన హయాంలో దేశం ఎంతో అభివృద్ధి చెందింది. ఆర్థిక రంగంలో దేశం అద్భుతంగా ఎదగడంలో మన్మోహన్ సేవలు వెలకట్టలేనివి. అటువంటి గొప్ప మనిషిని ఎన్డీఏ ప్రభుత్వం అవమానించింది. ఇప్పటివరకు దేశానికి ప్రధానులుగా చేసిన వారికి అంత్యక్రియలు అధికారిక శ్మశాన వాటికలో జరిగేవి. దీనివల్ల ప్రధానుల అంతిమ సంస్కరాల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదు. మరి మన్మోహన్ సింగ్ విషయంలో మాత్రం ఢిల్లీలోని నిగమ్ బోధ్ ఘాట్‌లో నిర్వహించారు. అది ముమ్మాటికీ మన్మోహన్‌ను అవమానించడమే" అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

# రేపు అసెంబ్లీ ప్రత్యేక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

గంటలకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభించనున్నట్టు శాసనసభ వ్యవహారాల కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు శనివారం లేఖ దుదల చేశారు. ఈ ప్రత్యేక సమావేశం ఒక్కరోజుకే పరిమితం చేయనున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 3వ తేదీ వరకు ఏడు రోజుల పాటు సంతాప దినాలుగా పాటిస్తున్నాయి. ఈ క్రమంలో మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటాన్ని గుర్తు చేసుకుంటూ, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ఆయన కృషిని కొనియాడుతూ తీర్మానం చేయడం ద్వారా నివాళి అర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఆధునిక భారత దేశ ఆర్థిక సంస్కర్తగా పేరుగాంచిన మన్మోహన్‌కు 'భారతరత్న'ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేసే అవకాశం ఉన్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

### ప్రత్యేక భేటీకి ప్రతిపక్ష నేత కేసీఆర్

మాజీ ప్రధాని మన్మోహన్‌కు నివాళి అర్పించేందుకు సోమవారం నిర్వహిస్తున్న అసెంబ్లీ ప్రత్యేక భేటీకి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు హాజరయ్యే అవకాశం ఉన్నట్టు తెలిసింది. మన్మోహన్ నేతృత్వంలోని కేబినెట్‌లో కొంతకాలం కేంద్ర మంత్రిగా పనిచేసిన కేసీఆర్.. పలు సందర్భాల్లో ఆయనతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణ ఏర్పాటులో మన్మోహన్ సహకారాన్ని రికార్డుల్లో చేర్చాలని కోరుతూ అసెంబ్లీలో కేసీఆర్ ప్రసంగించారు కూడా. ఈ నేపథ్యంలో మన్మోహన్ కృషిని కొనియాడుతూ, నివాళి అర్పించే అసెంబ్లీ ప్రత్యేక భేటీకి ప్రతిపక్ష నేతగా కేసీఆర్ హాజరవుతారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.



# సాహో నితీశ్..

మెల్‌బోర్న్: తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (176 బంతుల్లో 105 నాటౌట్, 10 ఫోర్లు, 1 సిక్స్) వీరోచిత శతకంతో బాక్సింగ్ డే టెస్టులో భారత్ ఫాలోఆన్ గండాన్ని తప్పించుకోవడమే గాక మ్యాచ్‌పై పట్టు సాధించే ఆశలనూ మెరుగుపరుచుకుంది. నితీశ్‌తో పాటు వాషింగ్టన్ సుందర్ (162 బంతుల్లో 50, 1 ఫోర్) చరిత్రాత్మక ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను ఫాలోఆన్ గండం నుంచి గట్టెక్కించడమే గాక కంగారూల ఆధిక్యాన్ని గణనీయంగా తగ్గించారు. ఈ ఇద్దరి పోరాటంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్.. 116 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ సేన ఇంకా 116 పరుగులు వెనుకబడి ఉంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి నితీశ్‌కు అండగా సిరాజ్ (2 నాటౌట్) క్రీజులో ఉన్నాడు. ఆస్ట్రేలియాతో టెస్టులు అంటే ఈడెన్ గార్డెన్‌లో లక్ష్మణ్, ద్రావిడ్ రికార్డు భాగస్వామ్యం.. కంగారూల గడ్డపై సచిన్, కోహ్లీ శతక గర్జన.. గబ్బాలో రిషభ్ పంత్ మెరుపులు.. గత రెండు పర్యటనలలో పుజారా డిఫెన్స్ గుర్తొస్తాయి. వీటికేమాత్రం తీసిపోకుండా మెల్‌బోర్న్‌లో నితీశ్, సుందర్ చరిత్రాత్మక ఇన్నింగ్స్‌లు ఆడారు. ఓవర్‌నైట్ స్కోరు 164/5తో మూడోరోజు ఆట ఆరంభించిన భారత్.. ఆరంభంలోనే రిషభ్ (28) వికెట్‌ను కోల్పోయింది. సిరీస్‌లో చెత్త ఆటతో విమర్శల పాలవుతున్న పంత్.. మళ్లీ ఓ చెత్త షాట్ ఆడి పెవిలియన్ చేరాడు. స్కోరుబోర్డుపై మరో 30 పరుగులు చేరగానే జడేజా (17) కూడా నిష్క్రమించాడు. ఈ క్రమంలో వాషింగ్టన్‌తో జతకలిసిన నితీశ్.. ఎంసీజీలో కంగారూలకు కొరకరాని కొయ్యగా మారాడు. ఆసీస్ బౌలర్లకు ఏమాత్రం అవకాశమివ్వకుండా నిలకడ ప్రదర్శించాడు. క్రీజులో నిలదొక్కుకునేదాకా షాట్ల జోలికి పోలేదు. లియాన్ బౌలింగ్‌లో లాంగాన్ మీదుగా భారీ సిక్సర్ బాదిన అతడు.. ఒక్కో పరుగును కూడగడుతూ స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. మరో ఎండ్‌లో సుందర్ అతడికి పూర్తి సహకారం అందించాడు. ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్.. బౌలర్లను మార్చి మార్చి ప్రయోగించినా వారికి ఒక్క అవకాశం కూడా ఇవ్వకుండా జాగ్రత్తపడ్డారు. లంచ్ తర్వాత స్టార్క్ వేసిన ఓవర్లో మూడో బంతిని బౌండరీకి తరలించిన నితీశ్.. తన కెరీర్‌లో తొలి అర్ధ శతకాన్ని 80 బంతుల్లో పూర్తిచేశాడు. మార్ష్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు బాదిన అతడు.. లియాన్ బౌలింగ్‌లో ఫోర్ కొట్టి 90లలోకి వచ్చాడు. ఇదే ఓవర్లో సుందర్ 146 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తిచేశాడు. కానీ డ్రింక్స్ విరామం తర్వాత అతడు.. లియాన్ బౌలింగ్‌లోనే స్లిప్స్‌లో స్మిత్‌కు క్యాచ్ ఇవ్వడంతో 127 పరుగుల 8వ వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. సుందర్ నిష్క్రమించే సమయానికి నితీశ్ 97 పరుగుల వద్ద ఉండగా కమిన్స్ మరుసటి ఓవర్లో బుమ్రాను ఔట్ చేశాడు. దీంతో అందర్లోనూ టెన్షన్ మొదలైంది. సిరాజ్ క్రీజులో ఉండగా నితీశ్ నాన్ స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్నాడు. కానీ సిరాజ్.. కమిన్స్ ఓవర్‌లో మూడు బంతులను కాపాడుకుని నితీశ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. బొలాండ్ వేసిన 115వ ఓవర్లో మూడో బంతిని మిడాన్ దిశగా బౌండరీ తరలించడంతో అతడి తొలి శతకం పూర్తయింది.

# వైసీపీ నేతలకు అహంకారం తలకెక్కింది..

కడప/రాయచోటి: "గతంలో ఎంపీడీవో ప్రతాపరెడ్డి, శేఖర్‌నాయక్, శ్రీనివాసులరెడ్డిపై దాడి చేశారు. ఇప్పుడు జవహర్‌బాబుపై దాడి చేశారు. వైసీపీ నేతలకు అహంకారం తలకెక్కింది. తోలుతీసి కూర్చోబెడతాం. ఆధిపత్యపు అహకారంతో దాడిచేస్తే మీ అహంకారాన్ని అణిచేస్తాం" అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వం త్రికరణశుద్ధితో పనిచేస్తోందని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఎలా నియంత్రించాలో తెలుసనని వ్యాఖ్యానించారు. "వైసీపీ నాయకులు ఇష్టారాజ్యంగా గాలిలో విహరిస్తున్నారు. 11 సీట్లే వచ్చినా అహంకారం తగ్గలేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి కడప జిల్లా గాలివీడు మండలం ఎంపీడీవోపై శుక్రవారం దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడిలో గాయపడి ప్రస్తుతం కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎంపీడీవో జవహర్‌బాబును శనివారం డిప్యూటీ సీఎం పరామర్శించారు. 15 నిమిషాల పాటు ఆసుపత్రిలో ఉండి ఎంపీడీవో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జవహర్‌బాబు, ఆయన భార్య అర్చన, కుమార్తె హాన్సి, కుమారుడు వినీత్‌లను పరామర్శించి ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "గాలివీడు ఎంపీడీవోపై దాడి చేసిన వ్యక్తి జల్లా సుదర్శన్‌రెడ్డి. ఈయన లాయర్. స్టేట్ లా ప్రాసిక్యూషన్ ఆఫీసర్‌గా పనిచేసిన వ్యక్తి. ఆయన తల్లి మండల అధ్యక్షురాలు. తాళాలు అడిగితే ఇవ్వలేదని.. దాదాపు 11 మంది వ్యక్తులు దాడి చేశారు. కుటుంబ సభ్యులకు తాళాలు ఇవ్వడం కుదరదన్నందుకు ఇష్టానుసారం దాడికి తెగబడ్డారు. ఎంపీడీవో అంటే మండలానికి కలెక్టర్‌లాంటి వారు. ఆయనపై జరిగిన దాడిని రాష్ట్ర యంత్రాంగంపై జరిగిన దాడిగా భావించా" అని అన్నారు. జవహర్‌బాబును సుదర్శన్ రెడ్డి కులం పేరుతో దూషించినట్టు తెలిపారు. "ఎలా తిరుగుతావో చూస్తామని బెదిరించారు. గదిలో తలుపు వేసి అమానుషంగా కొట్టారు. గత ప్రభుత్వంలో మాదిరిగా రెచ్చిపోయారు. ఇష్టారాజ్యంగా అధికారులపై దాడి చేస్తే కూటమి ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించదు. ఆధిపత్యంతో దాడి చేస్తే తోలుతీస్తాం. 11 సీట్లు వస్తేనే గాల్లో తేలుతున్నారు. అవి కూడా లేకుండా చేస్తాం. మిమ్మల్ని ఎలా కిందికి దించాలో నాకు తెలుసు. చేసి చూపిస్తాం.

# జిల్లా పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన మల్టీ జోన్-|| ఐజి సత్యనారాయణ ఐపియస్







**సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 28:(డైలీ రిపోర్ట్):** వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలిసు కార్యాలయాన్ని మల్టీ జోన్-II ఐజి సత్యనారాయణ ఐపియస్ తనిఖీ చేశారు . గత సంవత్సరంతో పోలిస్తే క్రైమ్ రేట్ పెరిగినప్పటికీ, క్రైమ్ డిటెక్షన్, లా అండ్ ఆర్డర్ లో సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు బాగుందన్నారు ఆయన. సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్-%××% ఐజి సత్యనారాయణ ఐపియస్ కు ముందుగా పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్ స్వాగతం పలికారు.అనంతరం ఐజి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ నందు గౌరవ వందనం స్వీకరించారు. సిబ్బందికి టర్న్ అవుట్ , మాబ్రిల్ డ్రిల్, వెపన్ డ్రిల్ తనిఖీ చేశారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్ కార్యాలయంలో ఆ విధంగా రికార్డులను, ఆయుధగారాన్ని తనిఖీ చేశారు. మోటార్ వెహికల్ సెక్షన్ నందు ఇన్స్పెక్షన్ చేస్తూ ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ వెహికల్ కండిషన్, రికార్డు మెయింటెనెన్స్ తదితర అంశాల గురించి తనఖీ చేయడం జరిగింది.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో వివిధ సెక్షన్లలో పనిచేసిన సిబ్బందితో ఐజి మాట్లాడుతూ.. సిబ్బంది బిల్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, పోలీస్ సిబ్బంది 24 / 7 విధులలో బిజీగా ఉంటారని, వారికి రావాల్సిన ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్, రివార్డులు, అవార్డులు, సర్వీస్ బుక్ మెయింటెనెన్స్ వంటి విషయాలను గుర్తు చేయాల్సిన బాధ్యత అడ్మిన్ విభాగము సిబ్బందిగా మీపై ఎంతగానో ఉందని పై విషయాలను అడ్మిన్ విభాగం అధికారి ఏవో ఇ. కళ్యాణి మానిటర్ చేస్తూ సిబ్బంది యొక్క వెల్ఫేర్ చూడాలన్నారు.అనంతరం యస్.బి, డి.సి.ఆర్.బి సెక్షన్లను తనిఖీ చేస్తూ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని ఏ రికార్డు కూడా పెండెన్సీ లేకుండా ప్రతి ఒక్క రికార్డును అప్డేట్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా యస్.హెచ్.ఓ.లకు వివిధ క్రైమ్ లలో సలహాలు సూచనలు అందించాలని అన్నారు. ఎస్.బి, డి.సి.ఆర్.బి అనేవి జిల్లా పోలీస్ శాఖకు ప్రధాన మైనవని, వివిధ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాల్సిందిగా ఇన్వెస్టిగేషన్ అధికారులకు సలహాలు సూచనలు ఇవ్వాలని గుర్తు చేశారు .అదేవిధంగా ఎస్పి జిల్లాలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలన్నారు.

అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మీడియాతో మాట్లాడుతూ... జిల్లాలు వేరైనప్పటి నుండి సంగారెడ్డి జిల్లాలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం అంతా క్రైమ్ డిటెక్షన్, లా అండ్ ఆర్డర్ విషయాలలో, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడం వివిధ బందోబస్తులలో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించడం జరుగుతుందని, ఐజి వివరించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం క్రైమ్ రేట్ పెరిగినప్పటికీ సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అవలంబిస్తున్న వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు, ప్రజల వెల్ఫేర్ కొరకు చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. జిల్లా ఎస్పీ గారి ప్రత్యేక చొరవతో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి కొత్తగా ట్రాఫిక్ ఈ బైక్స్ ను ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా ఎక్కువ ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రాంతంలో ట్రాఫిక్ డైవర్షన్స్, కొన్ని యూటర్న్లు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రధానంగా రహదారులైన రెండు నేషనల్ హైవేలు ఉన్నాయని, ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మాదకద్రవ్యాల నిర్మూలనకు %టా-ఛీఋఎ% ను ఏర్పాటు చేసి సత్:ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీసుల పనితీరును అభినందించారు.

అదేవిధంగా డిసెంబర్ 31 న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి ఎలాంటి అల్లర్లు గొడవలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. యువత మద్యం సేవించి, డ్రంకెన్ కండిషన్లో వాహనాలు నడపడం, పార్టీలలో డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా 30,30%ఋ% పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, జిల్లా పోలీస్ శాఖకు సహకరించవలసిందిగా జిల్లా ప్రజలను కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అడ్మిన్ ఎ. సంజీవ రావ్, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి డీఎస్పీ లు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్, ఆర్.ఐలు తదితరులు ఉన్నారు.










# డాక్టరేట్ సాధించిన కంచనపల్లి యువకుడు

**డైలీ రిపోర్ట్ న్యూస్ / రఘునాథపల్లి:** చదువును నిజమైన సంపదగా భావించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించాడు. అతడి సంకల్పంతో రాజస్థాన్ రాష్ట్రంలోని మేవార్ విశ్వవిద్యాలయం చైర్ పర్సన్ చేతులమీదుగా జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామ యువకుడు రసాయన శాస్త్రంలో పీహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టాను పొందాడు. కంచనపల్లి గ్రామ పరిధిలోని దొనబండ(కమలాపురం)లో లడే మోతమ్మ కొమురయ్య దంపతుల పెద్ద కుమారుడు డాక్టర్ లడే సోమాజీ కంచనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సుమారు 5కిలో మీటర్ల దూరం కాలినడకన వచ్చి 10వ తరగతి వరకు చదువుకున్నాడు. పార్ట్ టైం జాబ్ చేస్తూ జనగామలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ కోర్సులో ఇంటర్మీడియట్ విద్యలో కళాశాలలో ప్రథమ స్థానం సాధించాడు. న్యూ గవర్నమెంట్ ఖైరతాబాద్ లో డిగ్రీ పూర్తి చేశాడు. డిగ్రీలో వివాహం చేసుకొని కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ నుంచి రసాయన శాస్త్రం మాస్టర్స్ పూర్తిచేశారు. అనంతరం రాజస్థాన్ రాష్ట్రంలోని మేవార్ విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్రంలో పిహెచ్ డి పూర్తి చేసి ఆవిశ్వవిద్యాలయం చైర్ పర్సన్ డాక్టర్ అశోక్ కుమార్ గాడియ చేతుల మీదుగా ఈనెల 21న డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో జివికె బయో, డాక్టర్ రెడ్డిస్ లేబరేటరీస్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగం చేస్తూ కష్టపడి చదివిన లిడాక్టర్ లడే సోమాజీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచాడు.






# ఐదు రూపాయలకే అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు

**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ :డైలీ రిపోర్ట్ 28 డిసెంబర్ 2024:** అన్నార్తుల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. పేదల ఆకలి తీర్చేం దుకు అన్న క్యాంటీన్లు మళ్లీ తెరచుకోవ డంతో సర్వత్ర హర్షం వ్యక్తమవుతోందని ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య అన్నారు. ఈరోజు నందిగామ పట్టణంలోని అన్న క్యాంటీన్ సందర్శించారు. నల్లాని బల్లెమ్మ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారులు రామ్మోహన్, రవి కుమార్ లు అన్న క్యాంటీన్లో అన్నదానం చేయడం పట్ల సౌమ్య వారిని అభినందించారు. నాయకులు కార్యకర్తలు వారి పుట్టినరోజులు వివిధ శుభకార్యాలు జరుపుకొని సందర్భంలో ఈ విధంగా అన్న క్యాంటీన్లో అన్న సమారాధనకు సహకరిస్తున్న దాతలందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ అన్న క్యాంటీన్లను మూసి వేశారని , అయితే రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టగానే అన్నక్యాంటీన్ల వ్యవస్థను పునఃప్రారంభిం చిందన్నారు. అన్నక్యాంటిన్లు అందుబాటులోకి రావడంతో పేద, సామాన్య తరగతి ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. పేదలకు మూడుపూటలా రుచికరమైన భోజనం అందిఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్నక్యాంటీన్లు మూసివేసినా టీడీపీ నేతలు స్వచ్ఛం దంగా గత ఐదేళ్లుగా వాటిని నడిపి పేద వర్గాల ఆకలి తీర్చారు. పేదల కడుపు నింపుతున్న అన్నక్యాంటీన్లకు పూటపూటకు ప్రజాదరణ పెరుగుతూ వస్తోందన్నారు . నియోజకవర్గ కేంద్రానికి వివిధ సమస్యలు తెలపడానికి వచ్చే పేదలకు అన్న క్యాంటిన భోజనంతో ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోందన్నారు. అనంతరం తంగిరాల సౌమ్య స్థానిక కూటమి నేతలతో కలిసి రైతు బజారును సందర్శించారు. ధరలను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా సాధారణ ధరలకే విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతు బజార్లలో కూరగాయలు విక్రయించే ధరల పట్టిక తప్పని సరిగా ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# మహబూబాబాద్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా తాటి పాముల సునీత ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**తెలంగాణ బ్యూరో/మహబూబ్ నగర్ అర్బన్ డిసెంబర్ 28(డైలీ రిపోర్ట్):** వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన తాటి పాముల సునీత గత పది సంవత్సరాలుగా లాయర్ గా మహబూబాబాద్ కోర్టు నందు పనిచేస్తున్నారు.ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వులలో మహబూబాబాద్ జూనియర్ సివిల్ జడ్జిస్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ తాటి పాముల సునీత ను ప్రభుత్వం నియమించడంతో శు క్రవారం ఆమె వీధుల్లో చేరారు.గత పది సంవత్సరాలుగా అనేకమంది నిరుపేదలకు ఎన్నో విధాల ఆదరిస్తూ తన వంతు సాయంగా ఉచితంగా అనేక కేసులను పరిష్కరించారు. రాబోవు కాలంలో తన వంతు బాధ్యతగా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు తన వంతు బాధ్యతగా సేవ చేయడమే తన కర్తవ్యం అంటు మీడియాకు తెలిపారు.ఇంత చిన్న వయసులోనే ప్రభుత్వం తనను గుర్తించి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి మరియు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్,సీనియర్ న్యాయవాదులకు,తోటి కోర్టు కార్యాలయ ఉద్యోగులకు శుభాకాంక్షలు అనంతరం కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,స్నేహితులు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు,బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు తాటి పాముల సునీతను అభినందించారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

LAW OFFICERS – MAHABUBABAD DISTRICT – Appointment of Kum. Thatipamula Sunitha, Advocate as Assistant Government Pleader for the Junior Civil Judge's Court, Mahabubabad and other Courts of equivalent cadre and ratification of incharge arrangements made by the District Collector – Orders – Issued.

LAW (LEGAL AFFAIRS, LEGISLATIVE AFFAIRS & JUSTICE-G) DEPARTMENT

G.O.Rt.No. 854 Dated: 18.12.2024.
Read the following:-

1.G.O.Ms.No.187, Law, dated: 06.12.2000.
2.G.O.Rt.No.228, Law, dated 07.04.2017.
3.G.O.Rt.No.354, Law, dated 26.06.2024.
4.Proc.Rc.No.C1/201/0002/2024, Dt:06.07.2024 of the Collector & District Magistrate, Mahabubabad.
5.C1/201/0002/2024-3, dated 02.10.2024 from the Collector & District, Mahabubabad District.

***

ORDER:

Kum. Thatipamula Sunitha, Advocate, is hereby appointed as Assistant Government Pleader for the Junior Civil Judge's Court, Mahabubabad and other Courts of equivalent cadre, to look after the civil cases on behalf of the Government for a term of three years from the date of assumption of charge of the post or until termination of services or until further orders of the Government, whichever is earlier.

2. Her conditions of service shall be in accordance with the instructions issued in the G.O., first read above and as amended from time to time.

3. She shall be paid a consolidated honorarium of Rs.20,000/-(Rupees Twenty thousand only) per month.

4. The date of assumption of charge of the post by the above Advocate shall be intimated to the Government.

5. The incharge arrangement made by the Collector and District Magistrate, Mahabubabad District vide Proceedings under reference fourth cited appointing Ms.Thatipamula Sunitha as Assistant Government Pleader for the Junior Civil Judge's Court, Mahabubabad is hereby ratified.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

R.THIRUPATHI,
Secretary to Government,
Legal Affairs, Legislative Affairs & Justice.

To
Kum.Thatipamula Sunitha, Advocate,
through the Collector and District Magistrate, Mahabubabad District.
The Collector and District Magistrate, Mahabubabad District.
The District and Sessions Judge's Court, Mahabubabad District.
The District Treasury Officer, Mahabubabad District.
Copy to: The Pri.Secretary to Hon'ble Chief Minister.
" : The P.S. to Chief Secretary.
" : P.S. to Secretary, LA, LA&J.
" : S/f and S/c.

//Forwarded: By Order//

SECTION OFFICER





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించిన సెమీ క్రిస్మస్ విందుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 132 డివిజన్లో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ విందుకు హాజరైన కూన శ్రీశైలం గౌడ్ గారు...

కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులమతాల అభివృద్ధికి కృషి చేస్తుందని... అలాగే నియోజకవర్గంలోని క్రైస్తవ బంధువులకు నేను ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది...

ఈ కార్యక్రమంలో పాస్టర్లు స్మిత్ బాబు, సత్యానందం, మార్క్,పాల్,చార్లెస్, గో డి శేఖర్, పాస్టర్ జాన్, రాంబాబు, క్రైస్తవ బంధువులు తదితరులు పాల్గొన్నారు..




# ఓయు పరిధిలోని విశ్వభారతి లా కాలేజీ నుండి న్యాయ శాస్త్రంలో పట్టా పొందిన మెట్టుశ్రీధర్

**హైదరాబాద్, డిసెంబర్ 28 :(డైలీ రిపోర్ట్):** పటాన్ చెరు పట్టణానికి చెందిన మెట్టుశ్రీధర్ ఓయు పరిధిలోని ముత్తంగి విశ్వభారతి లా కాలేజీ నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే లో లా డిగ్రీ విజయవంతంగా పూర్తి చేసిన సంధర్భంగా కాలేజీ కరస్పాండెంట్ రవి అనంత చేతులమీదుగా న్యాయశాస్త్రపట్టాను అందుకోవడం జరిగింది మెట్టుశ్రీధర్ మాట్లాడుతూ చదువుకు వయసుతో సంబధంలేదని మనిషి జీవితంలో నిరంతరం విద్యార్థిగా కొత్తవిషయాలు నేర్చుకోవాలని తెలపడం జరిగింది డా బి.ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తితో తాను న్యాయ విద్యను అభ్యసించినట్లు భవిష్యత్ లో భారత రాజ్యంగ ఫలాలు ప్రతీ ఒక్కరికి అందేవిధంగా సమాజంలో తనవంతు పాత్ర పోషిస్తానని పేదలకు సమన్యాయం అందేవిధంగా తన కార్యాచరణ ఉంటుదని మెట్టుశ్రీధర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా ఓ.యు వి.సి యం. కుమార్ ప్రొ. కాశీం ప్రిన్సిపల్ భవాని అద్యాపకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది






**విశ్వభారతి కాలేజ్ ఆఫ్ లా గ్రాడ్యుయేషన్ సెర్మని సందర్భంగా ఐలాపూర్ మాణిక్ యాదవ్ లా కన్వకేషన్ సర్టిఫికెట్ ను అందుకోవడం జరిగింది**

**డైలీ రిపోర్ట్ , హైదారాబాద్ బ్యూరో డిసెంబర్ 28**

# కుల వృత్తులకు జీవం పోసిన కేసీఆర్

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



బడంగ్‌పేట, డిసెంబర్ 28: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుల వృత్తులకు జీవం పోశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చందన చెరువు కట్టపై శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని ఎమ్మెల్సీ మధుసూదనాచారితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కేసీఆర్‌ను దేవాలయాల అభివృద్ధికి, కుల సంఘాల భవనాల కోసం అడగకుండానే నిధులు కేటాయించి భవనాలు, దేవాలయాలను అభివృద్ధి చేయించారని ఆమె గుర్తు చేశారు. ఏదీ అడిగినా వెంటనే కేటాయించే వారన్నారు. లెనిన్ నగర్‌లో వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించినట్లు చెప్పారు. పక్కనే పేద ప్రజల కోసం ఫంక్షన్ హాల్ నిర్మించినట్లు పేర్కొన్నారు. పది లక్షలతో గుడి నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. విశ్వ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. వీర బ్రహ్మేంద్ర స్వామి అందరి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అలాంటి మహానీయుని విగ్రహం చందన చెరువు కట్టపై ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ మధూసూదనాచారి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి జ్ఞాన బోధన చేసిన గొప్ప వ్యక్తి వీర బ్రహ్మేంద్రస్వామి అని ఆయన అన్నారు. సామాజిక, ఆర్థిక అసమానతలపై తిరుగుబాటు చేసిన మహాయోధుడు అని అన్నారు. బ్రహ్మంగారిని సంఘ సంస్కర్తగా ప్రపంచం గుర్తించిందన్నారు. కాగా, వేర్వేరుగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, టీయూఎఫ్‌యూడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, బడంగ్‌పేట మేయర్ పారిజాత నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నోటీసులు ఇవ్వం.. కూల్చివేతలు ఆపం.. హైడ్రా రంగనాథ్



హైదరాబాద్: ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై అవగాహన కల్పించామని.. త్వరలోనే హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చెరువులు, కుంటలను కబ్జాల నుంచి కాపాడుతున్నామన్నారు. శాటిలైట్ చిత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. ఇప్పటివరకు 5,023 ఫిర్యాదులు మాకు అందాయి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తాం" అని రంగనాథ్ చెప్పారు."300 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నాం. చెరువుల పునరుద్ధరణకు డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నాం. ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలు రాగానే చర్యలు తీసుకుంటాం. హైడ్రా కూల్చివేతలు ఆగవు. కొంత గ్యాప్ మాత్రమే వచ్చిందన్న రంగనాథ్.. ఎఫ్‌టిఎల్ గుర్తింపు తరువాత హైడ్రా కూల్చివేతలు స్టార్ట్ అవుతాయన్నారు. హైడ్రాకు 15 టీమ్స్ అందుబాటులో ఉన్నాయి. హైడ్రా నోటీసులు ఇవ్వదు. వాటర్ బాడీలో అక్రమ కట్టడాలకు నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదు" అని కమిషనర్ స్పష్టం చేశారు."హైడ్రా అనగానే కూల్చడం అనే తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి తీసుకెళ్లారు. త్వరలో హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ చేయబోతున్నాం. హైడ్రా ఆధ్వర్యంలో త్వరలో ఎఫ్‌ఎం ఛానెల్ రాబోతుంది. కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడితే హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటుంది. కొత్తగా కొనుగోలు చేసే వాళ్లు అన్ని కోణాల్లో దర్యాప్తు చేసిన తర్వాతే కొనుగోలు చేయాలి. హైడ్రా ఆధ్వర్యంలో ఎఫ్‌టిఎల్ లిస్ట్ త్వరలో వెబ్‌సైట్‌లో పెడతాం. చెరువుల వద్ద ఉన్న షెడ్స్ కొనే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి..హైడ్రా 12 వందల చెరువులను గుర్తించింది. హైడ్రాపై కొందరు గిట్టని వాళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రజల భూములను కబ్జాకు గురైతే వదిలేద్దామా?. త్వరలో అన్ని నిజాలు బయటకు వస్తాయి. ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటారు. ఎఫ్‌టీఎల్ గుర్తించిన తరువాత అనధికారిక నిర్మాణాలు అయితే కఠిన చర్యలు తప్పవు.

# తండ్రి కోసం హిమాన్ష్ పాట.. సంబరపడిపోయిన కేటీఆర్

హైదరాబాద్: తన పట్ల ప్రేమతో కుమారుడు హిమాన్ష్ పాడిన పాటను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. తన తండ్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా యానిమల్ సినిమాలోని 'నా సూర్యుడివి.. నా చంద్రుడివి' అంటూ స్వయంగా పాట పాడిన హిమాన్ష్.. తండ్రితో తనకున్న జ్ఞాపకాల ఫొటోలను కూడా యాడ్ చేసి వీడియోగా రూపొందించారు. దీంతో తన కుమారుడు తన కోసం ఓ పాట పాడటంతో సంబరపడిపోయిన కేటీఆర్.. సోషల్ మీడియా లో పోస్టు చేశారు. తన కొడుకు పాట విని ఒక తండ్రిగా తనకు చాలా సంతోషంగా ఉందంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. కేటీఆర్‌కు ఆయన కుమారుడు హిమాన్ష్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.జూలైలో నా పుట్టినరోజు కోసం నా కుమారుడు ఈ పాటను రికార్డ్ చేశాడని.. కానీ అది సంతృప్తికరంగా రాలేదని భావించి విడుదల చేయలేదని, తాను ఆ పాటను వారం క్రితం మొదటిసారి విన్నానని, హిమాన్ష్ పాట సాహిత్యం.. గానం అద్భుతంగా ఉందని కేటీఆర్ ప్రశంసించారు. తాను దీని పట్ల తండ్రిగా ఎంతో గర్వపడుతున్నానన్నారు. కష్టతరమైన సంవత్సరంలో నాకు ఉత్తమ బహుమతి అందించిన బింకు(హిమాన్ష్)కు అభినందనలంటూ కేటీఆర్ తన ట్వీట్ లో పేర్కొన్నారు. కాగా, తన పాటను తండ్రి కేటీఆర్ మెచ్చుకోవడం చాలా ఆనందంగా ఉందని హిమాన్ష్ రీట్వీట్ చేశారు.




# పుస్తకానికి పట్టం

## 37వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనకు భారీగా తరలివస్తున్న ప్రజలు

హైదరాబాద్: పుస్తకప్రియుడు గెలిచాడు... పుస్తకానికి మరోసారి పట్టం కట్టాడు... ఫేస్‌బుక్, వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాలు, ఈ%-%బుక్‌ల హవా కొనసాగుతున్న కాలంలోనూ సగటు పాఠకుడు పుస్తకానికే జైకొట్టాడు. భాగ్యనగరం వేదికగా జరుగుతున్న 37వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనే అందుకు నిదర్శనంగా నిలుస్తోంది. లక్షలాది మంది పాఠక మహాశయులు పుస్తక ప్రదర్శనను సందర్శించి నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు. ఈ నెల 19న ప్రారంభమైన పుృక ప్రదర్శన శనివారం 9వ రోజుకు చేరుకుంది. ఇప్పటివరకు సుమారు 10 లక్షల మందికిపైగా ప్రజలు పుస్తక ప్రదర్శనను సందర్శించినట్లు నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. 350 స్టాళ్లలో కనీసం రూ. 15 కోట్ల విలువైన పుస్తకాలు అమ్ముడైనట్లు హైదరాబాద్ బుక్ ఫెయిర్ కమిటీ ప్రతినిధులు తెలిపారు. పుస్తక ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, సభలు, సమావేశాలు సైతం సందర్శకులను విశేషంగా ఆకటుకున్నాయి. బుక్ ఫెయిర్ వేదికగా పదుల సంఖ్యలో కొత్త పుస్తకాల ఆవిష్కరణ సాగింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సైతం శనివారం బుక్ ఫెయిర్‌ను సందర్శించి పలు స్టాళ్లను ఆసక్తిగా తిలకించారు.

**జైకొట్టిన యువత..**

ఈసారి యువతరం పుస్తక ప్రదర్శనకు భారీగా తరలివచ్చింది. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలతోపాటు నవలలు, కథల పుస్తకాలు, చరిత్ర గ్రంథాలను యువతీయువకులు విరివిగా కొనుగోలు చేశారు. హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్ల నుంచి తరలివచ్చిన వేలాది మంది చిన్నారులతో పుస్తక ప్రదర్శన ప్రతిరోజూ కళకళలాడింది. దశాబ్దాలు, శతాబ్దాలు గడిచినా చెక్కుచెదరని పాఠకాదరణ కలిగిన గురజాడ కన్యాశుల్కం, గోపీచంద్ అసమర్థుని జీవయాత్ర, బుచ్చిబాబు చివరకుమిగిలేది, శ్రీదేవి కాలాతీత వ్యక్తులు, మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానం వంటి పుస్తకాలు పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. రాజ్యాంగంపై ఆంగ్లం, తెలుగు భాషల్లో వెలువడిన పుస్తకాలను చాలా మంది కొనుగోలు చేశారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కుతుబ్‌షాహీలు, అసఫ్‌జాహీల పాలన తదితర పుస్తకాలపట్ల కూడా పాఠకులు ఆసక్తి చూపారు. సామాజిక మాధ్యమ శైలిని అనుకరిస్తూ వెలువడుతున్న నవతరం



రచయితల పుస్తకాలకు సైతం ఆదరణ లభించింది. ప్రముఖుల జీవిత చరిత్ర గ్రంథాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, రామాయణం, మహాభారతం వంటి గ్రంథాలను కూడా పాఠకులు అక్కునజేర్చుకున్నారు.

**నేటితో ముగింపు**

హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన నేటితో ముగియనుంది. సాయంత్రం 5:30 గంటలకు జరిగే ముగింపు వేడుకల్లో మంత్రి జూపల్లి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తదితరులు హాజరుకానున్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707